అనగనగా... ఒక కథ

**రజనికి ఓ జాతీయ బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చింది- పసితనం వీడని అందంతో ఉండే ఆ అమ్మాయిని చూడగానే స్టాఫ్ అందరికీ నిజంగా ఈ అమ్మాయి డిగ్రీ చేసిందా- బేంక్ టెస్ట్ రాసి ఇంటర్వ్యూలో నెగ్గుకుని వచ్చిందా- అని డౌట్ కలిగింది.**

# బాయ్ ఫ్రెండ్

రకరకాల ఏజ్‌ల్లో ఉన్న స్టాఫ్‌కి రజని ఒకళ్లకి చెల్లాయిలా, ఒకళ్లకి కూతురులా కనిపించింది- పెళ్లయిన వాళ్లకి చాలా డిసప్పాయింట్‌మెంట్ కలిగించింది.

అందానికి తగిన చలాకీతనం చూసి మేనేజర్ దగ్గర్నుంచి అటెండర్ వరకూ తమకి తెల్సిన పెళ్లికొడుకులు మదిలో మెదిలారు. ఎల్లాగైనా..ఈ అందాల బొమ్మని తమ చుట్టాల్లో కలుపుకోవాలని ముచ్చటపడ్డారు. అందుకే ఎవరూ..ఆ అమ్మాయి మీద పరాచికాలు ఆడట్లేదు.

పరిచయాలూ- పని పరిచయాలూ అయ్యాయి.

అమ్మాయి చురుగ్గా అర్థం చేసుకుని తన సీట్లో కూచుంది.

రజని వచ్చినప్పణ్ణుంచీ పనిలో దిగేవరకూ నాలుగైదుసార్లు సెల్ మోగింది.

'మళ్లీ చేస్తాను' 'మళ్లీ మాట్లాడతాను', 'ప్లీజ్ నేను చేస్తానుగా' అని పొట్టిగా మాట్లాడి కట్ చేస్తోంది.

సీట్లో కూచోగానే మళ్లీ ఫోను-

''అమ్మయ్య...ఇప్పుడు చెప్పు బిజీగా వున్నా-సారీ సారీ!''

''.....''

''స్టాఫ్సా-చాలా మంచివాళ్లు- నీలాగే నేనంటే వాళ్లకీ ఇష్టం''

''....''

''నన్ను..నువ్ పని చేసుకోనిస్తే వాళ్లు నావల్ల ఇబ్బందిపడరు''

''....''

''సారీ జోక్! నీ సెన్సాఫ్ హ్యూమర్ దగ్గర పెట్టుకోలేదా- నేను లంచ్‌లో ఫోన్ చేస్తాలే- థాంక్యూ''

''మీ ఫ్రెండా?'' పక్క సీటమ్మాయి చనువు చేసుకుని అడిగింది.

''ఫ్రెండే''

''ఏం చేస్తుంటుంది?'' ఉత్సుకత నాపుకోలేక అడిగింది సరళ.

''ఏం చేస్తుం'ది' అని అనకూడదు- ఏం చేస్తా'డు' అనాలి''

''ఓ బాయ్‌ఫ్రెండా?''

''ఆ..డెఫినిట్లీ..బెస్ట్‌ఫ్రెండ్''

చల్లగా నవ్వింది రజని.

''వెరీగుడ్'' అంది సరళ.

''ఈ ఫోన్ల పరంపర నాకు తప్పదు. నేనెలా వున్నానో ప్రతీ నిముషం కనుక్కోవాలి అని తనకి అనిపిస్తుంది''

''ఇట్స్ నేచురల్, నిన్ను చూసిన వాళ్లంతా నీ వెల్ విషర్స్ అవుతారు- అంత దగ్గరైన మనిషి మరింత కాన్సన్‌ట్రేట్ చేస్తాడు'' అంది సరళ ఆప్యాయంగా.

''ఈ ఫోన్ల వల్ల మీకే ఇబ్బందీ రానీయను. సైలెంట్ మోడ్‌లో పెట్టి, నెమ్మదిగా మాట్లాడి కట్ చేస్తాను. బికాజ్..నేను తనని హర్ట్ చెయ్యలేను. లంచ్ టైము గంటా తనకోసం కేటాయిస్తే తను హేపీగా ఉంటారు''

రజనీ బాయ్‌ఫ్రెండ్ కథ అందరికీ తెల్సింది.

కానీ ఎవ్వరూ కామెంట్ చెయ్యలేదు. చాటుకుండా కూడా చేసుకోలేదు. కారణం ఆ అమ్మాయి నవ్వుతుంటే అందరికీ చూడాలని వుంటుంది. ఆ నవ్వు ఎప్పటికీ అలా వుండాలని అనిపించింది.

నిజం కదా- ఒక ట్యూబ్‌లైట్ వెలుగు కేబిన్ అంతకీ ఆనందం- ఒక ఏసీ చల్లదనం ఆఫీస్ రూమ్ అంతకీ సంతోషం.

దటీజ్ రజని!

★ ★ ★

రజని మర్నాడు రవ్వల జూకాలూ-మేచింగ్ లాకెట్-మేచింగ్ రింగ్‌తోబాటు మేచింగ్ బట్టల్తో వచ్చింది.

''వావ్ ఏంజిల్'' అన్నారు స్త్రీ స్టాఫంతా.

మగవాళ్లు 'అనుకున్నారు'

''మా ఫ్రెండ్ గిఫ్ట్- నాకు ఉద్యోగం వచ్చిన శుభ సందర్భంలో'' అంది.

ఈర్ష్య పడాల్సిన వాళ్లెవరూ పల్లేదు.

★ ★ ★

ఒక సోమవారం-

''సార్...నాకు మండే లీవ్ కావాలి''

''ఆ వెరిగుడ్..ప్రొబిషన్ పిరియడ్ అయిపోగానే పక్షులకి రెక్కలొస్తాయి..నువ్వే..రెణ్నెళ్లాగావ్''

''నో సార్- నాకు లీవ్ పెడితే ఇంట్లో తోచదు. డేడీ కూడా డ్యూటీకెళ్లిపోతారు''

''ఓకే..నాకర్థమైందిలే- మీ ఫ్రెండ్ బర్త్‌డే అన్నమాట''

''మీకు ఎలా తెల్సు సార్''

''నీ బర్త్‌డే అయితే మమ్మల్నీ పిలుస్తావుగా..అలా ట్రేస్ చేసా యామై కర్రెక్ట్?''


''సార్ యూ ఆర్ ఎ జీనియస్''

''సంతకం పెట్టేస్తానమ్మా పొగడక్కర్లేదు''

ఆ అమ్మాయి నవ్వింది.

ఆ నవ్వు చూస్తూ థ్రిల్ల్ అయిన మేనేజర్ ''నువ్ నా కూతురువైతే బాగుండేదమ్మా'' అని లోపల

కానీ ఎవ్వరూ కామెంట్ చెయ్యలేదు. చాటుకుండా కూడా చేసుకోలేదు. కారణం ఆ అమ్మాయి నవ్వుతుంటే అందరికీ చూడాలని వుంటుంది. ఆ నవ్వు ఎప్పటికీ అలా వుండాలని అనిపించింది.నిజం కదా- ఒక ట్యూబ్ లైట్ వెలుగు కేబిన్ అంతకీ ఆనందం- ఒక ఏసీ చల్లదనం ఆఫీస్ రూమ్ అంతకీ సంతోషం.దటీజ్ రజని!



అను
కుందామని పైకే అనేశాడు!

రజని ఏమీ అనలేదు. అనే లోపుగానే లీవ్ లెటర్ మీద సంతకం పెట్టేశాడు.

★ ★ ★

బర్త్‌డే జరిగిన మర్నాడు డ్యూటీకొచ్చిన రజని స్టాఫందరికీ స్వీట్ పేకట్లు ఇచ్చింది.

''పెళ్లికైనా పిలుస్తావా మమ్మల్ని? మీ అజ్ఞాత బాయ్‌ఫ్రెండ్‌ని అప్పుడైనా పరిచయం చేస్తావా'' అని ''సే కంగ్రాట్స్ టూ హిమ్'' అని సరళా మేడమ్ అంది.

ఖరీదైన పేక్‌లో డ్రైఫ్రూట్స్, స్వీట్స్ అందుకున్న అందరూ అభినందించారు.

★ ★ ★

సడన్‌గా రజనీ నుంచి ఫోన్!

సరళ ఫోన్ అందుకుంది.

''మా ఫ్రెండ్‌కి వంట్లో బాగోలేదు. మేనేజర్‌గారితో చెప్పు. తర్వాత మెడికల్ సర్టిఫికెట్ పెడతాను'' అని ఫోన్ పెట్టేసింది.

ఆ టెన్షన్ ఆఫీసులో అందరిదీ అయ్యింది.

సెల్ ఫోన్‌కు ఫోన్ చేస్తున్నారు అందరు.. స్విచ్ ఆఫ్ చేసుంది.

ఇల్లు తెలిసిన వాళ్ళు యింటికెళ్ళి చూసారు. ఇంటికి తాళం పెట్టుంది.

★ ★ ★

ఫోన్ అందుకున్న ఆఫీసు స్టాఫ్ షాకయ్యారు. రజని ఫ్రెండ్ చనిపోయాడనే వార్త.

ఇంటికెళ్ళారు అందరూ.

రజని ఇంటిముందు డెడ్ బాడీ.

55 ఏళ్ళ పెద్దాయన శవం.

రజని తట్టుకోలేనంతగా ఏడుస్తోంది.

''మా నాన్న నాకు కేవలం నాన్నే కాదు, నా సారథి; నా సచివుడు; నా నేస్తం: నా గురువు. ఇంకా ఎన్నో ఎన్నో'' అంటూ భోరుమని ఏడుస్తున్న రజనిని ఓదార్చటం ఎవ్వరివల్ల కాలేదు.

బాయ్‌ఫ్రెండని తండ్రిని భావించిన రజనీ పరిస్థితి అందరికి అర్థమైంది!

నాన్న తప్ప రజనికి ఎవ్వరూ లేరని తెలిసింది.

★ ★ ★

ఆ తర్వాత రజని కోలుకుని ఆఫీసుకు వచ్చేవరకూ స్టాఫంతా బాయ్ ఫ్రెండ్సే. అందరూ నాన్న లాంటి వాళ్ళే.

★ ★ ★

ఇప్పుడు రజని ఆలనా, పాలనా చూట్టానికి ఎంత మంది ఉన్నారో అని... బాయ్‌ఫ్రెండ్ ఫోటో తృప్తిగా నవ్వుతోంది. ●